ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక

మంగళవారం
30 సెప్టెంబర్
2025





# ఉప్పల్‌లో భగాయత్‌లో బతుకమ్మ శోభ...!!

## వైభవంగా బతుకమ్మ: మధుసూదన్ రెడ్డి

## మహిళలకు అభినందనలు తెలిపిన జైలర్ సంగీత

## బతుకమ్మ ఆడబిడ్డల ఆత్మగౌరవ పతాక: గొట్టిపర్తి భాస్కర్









ఉప్పల్ భగాయత్, రోమింగ్ న్యూస్: ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి అతని కార్యవర్గ సభ్యులు చేసిన విస్తృత ఏర్పాట్లు బతుకమ్మ పండుగను వైభవంగా జరిగేలా చేశాయి. ఈ మహోత్సవంలో చంచల్‌గూడ జైలర్ సంగీత మరియు రోమింగ్ న్యూస్ చీఫ్ ఎడిటర్ గొట్టిపర్తి భాస్కర్ లు జడ్జీలుగా హాజరై, ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి తెలంగాణ వైభవాన్ని చాటి చెప్పేందుకు అద్భుతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. జడ్జీలుగా హాజరైన చంచల్ గూడ జైలర్ సంగీత వేడుక యొక్క గొప్పతనాన్ని ప్రశంసించారు.

జైలర్ సంగీత మాట్లాడుతూ "తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా, ఇలాంటి పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించడం నిజంగా అభినందనీయం. మహిళలు ఇంత ఉల్లాసంగా, ఉత్సాహంగా పండుగలో పాల్గొనడం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది. బతుకమ్మ కేవలం పండుగే కాదు, మన జీవితాల్లోని బంధాలను, ప్రేమను పెంచే గొప్ప వేదిక." "ప్రతి ఒక్కరూ ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను పేర్చారు. వాటిని న్యాయ నిర్ణేతలుగా ఎంపిక చేయడం మాకు ఎంతో కష్టమైన, సంతోషకరమైన పని." ఈ వేడుకను అద్భుతంగా నిర్వహించిన అసోసియేషన్ సభ్యులకు నా అభినందనలు. ఈ ప్రయత్నం ఖచ్చితంగా విజయం సాధిస్తుందన్నారు.

రోమింగ్ న్యూస్ చీఫ్ ఎడిటర్ గొట్టిపర్తి భాస్కర్ మాట్లాడుతూ:

"మీరందరూ బతుకమ్మ పండుగను అద్భుతంగా, సజీవంగా చేశారు. ఇక్కడకు వచ్చిన ప్రతి ఒక్క మహిళా శక్తికి నా వందనాలు. తెలంగాణ పండుగల వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా ఈ కార్యక్రమం జరిగింది." "పండుగలంటే ఒక్కటవ్వడం, సంతోషాన్ని పంచుకోవడం. ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆ గొప్ప సంస్కృతిని మరోసారి నిరూపించింది." "ఈ వేడుకకు వచ్చిన వేలాది మంది మహిళల ఉత్సాహం చూస్తుంటే మన సంస్కృతి ఎంత బలంగా ఉందో అర్థమవుతుంది. ఇలాంటి కార్యక్రమాలను మీడియా తరఫున మేము ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాము. విజేతలకు, మరియు ఈ వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నా శుభాకాంక్షలు."

### బతుకమ్మ ఆడబిడ్డల ఆత్మగౌరవ పతాక: గొట్టిపర్తి భాస్కర్

ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటిసారి జరిగిన ఉప్పల్‌లో జరిగిన సద్దుల బతుకమ్మ ప్రపంచ రికార్డు ప్రయత్నం సందర్భంగా, రోమింగ్ న్యూస్ చీఫ్ ఎడిటర్ గొట్టిపర్తి భాస్కర్ న్యాయ నిర్ణేతగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బతుకమ్మ పండుగ యొక్క వైభవం, చారిత్రక నేపథ్యం, మరియు తెలంగాణ సమాజంలో దాని పాత్ర గురించి వివరంగా ప్రసంగించారు. "ఈ బతుకమ్మ పండుగ వైభవాన్ని వర్ణించడానికి మాటలు సరిపోవు. ఇక్కడకు వచ్చిన ప్రతి ఆడబిడ్డ ముఖంలో ఆనందం, ఉల్లాసం కనిపిస్తుంటే, తెలంగాణ సంస్కృతి ఎంత సజీవంగా, శక్తివంతంగా ఉందో అర్థమవుతోంది." "బతుకమ్మ కేవలం పూల పండుగ కాదు. ఇది మన తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ పతాక. ఇక్కడ బతుకమ్మను అమ్మవారిగా పూజించడమే కాదు, పుట్టింటి గౌరవాన్ని, అత్తింటి అనురాగాన్ని కలగలిపి మన జీవితానికి బతుకు (జీవితం) అందించే అమ్మగా కొలుస్తాం." "తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పండుగ చైతన్యానికి, ఏకత్వానికి ప్రతీకగా నిలిచింది. పల్లె పల్లెనా, వాడ వాడనా మహిళలంతా ఒకటై, ఆడిపాడి, మన ఉనికిని, మన సంస్కృతిని బలంగా ప్రపంచానికి వినిపించారు. ఈ పండుగకు సామాజిక, రాజకీయ కోణం కూడా ఉంది."

"ప్రస్తుతం ఉప్పల్ భగాయత్ లో మనం చూస్తున్న ఈ దృశ్యం అద్భుతం. ఈ వేడుకను ఇంత పకడ్బందీగా నిర్వహించిన మేకల మధుసూదన్ రెడ్డికి, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు నా అభినందనలు. కేవలం వేడుకలు నిర్వహించడమే కాదు, మన సంస్కృతిని ప్రపంచ స్థాయిలో నిలబెట్టాలనే ఈ ప్రయత్నం నిజంగా ప్రశంసనీయం." "బతుకమ్మను పేర్చే తీరులో మన సృజనాత్మకత, దాని చుట్టూ తిరిగే ఆటలో సహోదరభావం, పండుగ చివర్లో బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేసే పద్ధతిలో పర్యావరణ స్పృహ ఇమిడి ఉన్నాయి. బతుకమ్మలో వాడే తంగేడు, గునుగు వంటి పూలు ఔషధ గుణాలను కలిగి ఉండటం మన పూర్వీకుల దూరదృష్టికి నిదర్శనం." "ఈ పండుగలో ఆనందంతో పాటలు పాడుతూ, నవ్వుతూ గడిపే ప్రతి క్షణం, మహిళలకు ఒక నూతన ఉత్తేజాన్ని, శక్తిని ఇస్తుంది. మన పండుగల గొప్పదనం ఇదే. అవి కేవలం సంప్రదాయాలు మాత్రమే కాదు, జీవన శైలిని, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే సాధనాలు." "ఒక జడ్జిగా ఉత్తమ బతుకమ్మను ఎంపిక చేయడం చాలా కష్టమైన పని. ఎందుకంటే, ఇక్కడ పేర్చిన ప్రతి బతుకమ్మలో ఆడబిడ్డల ప్రేమ, భక్తి నిండి ఉన్నాయి. ప్రతి ఒక్కరి శ్రద్ధ, భక్తి చూస్తుంటే, అందరూ విజేతలే అనిపిస్తుంది." "ఇలాంటి వేడుకలు నిరంతరం జరుగుతూ ఉండాలి. మన యువతరం కూడా ఈ పండుగల వైభవాన్ని తెలుసుకుని, దాన్ని కొనసాగించాలి. మన సంస్కృతిని కాపాడుకునే బాధ్యత మనందరిపైనా ఉంది. ఈరోజు ఇక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు మరియు శుభాకాంక్షలు!"

బతుకమ్మను అందంగా అలంకరించిన

శ్రీలత కు మొదటి బహుమతి సాధించింది. నారాయణ ఇందిర ప్రియ కు ద్వితీయ బహుమతి, సముద్రాల భాగ్య లక్ష్మి కి తృతీయ బహుమతి వరించింది. వీరికి జడ్జిలుగా వివరించిన జైలర్ సంగీత, చీఫ్ ఎడిటర్ గొట్టిపర్తి భాస్కర్ ల చేతుల మీదుగా నగదును అందించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ చెన్న కృష్ణారెడ్డి సంప్రదాయంగా బతుకమ్మ ఆడి, పాడిన మహిళలకు స్వయంగా రూ. 10,000 రూపాయల నగదును కూడా అందజేశారు. భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ చంద్రశేఖర రావు, ఉపాధ్యక్షులు బంగ్లా శ్రీనివాస్ రెడ్డి,

బుజ్జుల రవీందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు గాదే గణేష్, చిగురు వినోద్, సంగమేశ్వర్ రెడ్డి, డి శ్రీహరి, పి రామచంద్రారెడ్డి, మించా కి కిషోర్, సుభాన్ రెడ్డి, రాజు, మహేష్, వంశీధర్ రెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.

















ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక


మంగళవారం
30 సెప్టెంబర్
2025





# బోస్టన్ ఎమ్ఐటీ సందర్శించిన గోపాల్ రెడ్డి

**అమెరికాలో విద్యా విధానం అమలుపై పై అధ్యయనం చేస్తున్న గోపాల్ రెడ్డి**



బోస్టన్, రోమింగ్ న్యూస్: ప్రఖ్యాత విద్యావేత్త, పర్యావరణవేత్త, గ్లోబల్ గ్రీన్ మెంటర్ అవార్డు గ్రహీత, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారు, అలాగే లోటస్ లాప్ పబ్లిక్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ (దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్) చైర్మన్ డా. లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు ప్రపంచ ప్రఖ్యాత మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (MIT), బోస్టన్, యూఎస్‌ఏ ను సందర్శించారు.




ఈ సందర్భంగా ఆయన MIT 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శిల్పం "అల్కెమిస్ట్", అలాగే 1916లో నిర్మించబడిన MIT బిల్డింగ్ 10 డోమ్ నుండి సేకరించిన రాళ్లతో తయారు చేసిన బెంచీలు, స్మారక ఫలకాలు వంటి విశిష్ట నిర్మాణాలను సందర్శించి విశేషంగా అభినందించారు. MITలో ఉన్న క్యూరియాసిటీ, ఓపెనెస్, రిస్పెక్ట్, బెలాంగింగ్, కమ్యూనిటీ అనే విలువలు ప్రపంచ విద్యార్థులకు విశిష్టమైన, సృజనాత్మకమైన, గ్లోబల్ స్థాయి విద్యను అందిస్తున్నాయని డా. గోపాల్ రెడ్డి గారు పేర్కొన్నారు.

ఆయన మాట్లాడుతూ "లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ విద్యార్థులు కూడా ఇలాంటి ప్రపంచ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశం పొందేలా ప్రోత్సహిస్తాము. చిన్ననాటి నుంచే జిజ్ఞాస, జ్ఞానాసక్తి పెంపొందించుకోవడం వల్ల సమాజానికి, దేశానికి, పర్యావరణానికి మంచి భవిష్యత్తు నిర్మించవచ్చు" అని తెలిపారు. ఈ సందర్శన ద్వారా డా. గోపాల్ రెడ్డి గారి విద్యా-పర్యావరణ సమన్వయ దృష్టి మరొక కొత్త దశను చేరుకుంది. ఇది విద్యార్థులకు గ్లోబల్ స్థాయిలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి ప్రేరణనిస్తోంది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు**



భువనగిరి, రోమింగ్ న్యూస్: జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం సభ్యుల జనరల్ బాడీ సమావేశం జి.ఎన్.పి ఫంక్షన్ హాల్లో జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ అక్టోబర్ మాసంలో జరగబోయే సర్పంచి, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజల సమస్యల పైన నిరంతరము ఉద్యమాలు నిర్వహిస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇప్పటిదాకా అనాజిపురం గ్రామంలో సిపిఎం సర్పంచ్ , ఎంపిటిసి లు గ్రామ అభివృద్ధి కోసం చాలా పెద్ద ఎత్తున కృషి చేశారని, మండలంలో ఆదర్శవంతమైన గ్రామముగా తీర్చిదిద్దారని తెలియజేశారు. ప్రభుత్వం నుండి గ్రామ అభివృద్ధి కోసం అనేక నిధులను తీసుకువచ్చి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, ప్రభుత్వ భవనాలను నిర్మాణం చేయడంలో గ్రామ సమగ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని మరో మారు గ్రామంలో సిపిఎం సర్పంచ్ ఎంపిటిసి లను రాజకీయాల కతీతంగా ప్రజలందరూ గెలిపించాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ సమావేశంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల మాజీ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, గ్రామ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, ఒకటవ శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేశ్, రెండవ శాఖ కార్యదర్శి కడారి కృష్ణ , పార్టీ సభ్యులు యండి.జహంగీర్, ఎదునూరి జమ్మయ్య, గంగనబోయిన బాలనరసింహ, ముచ్చపతి బాలయ్య, గంగనబోయిన పాండు, పిట్టల వెంకటేశం, బొల్లెపల్లి స్వామి, తోటకూర మల్లేశం,బొల్లేపల్లి పరమేశ్, మైలారం శివ, బొల్లెపల్లి కిషన్,బొల్లేపల్లి ప్రవీణ్, ఎండి. ముస్తఫా, ఎండి. రఫిక్, రషీద్ గంగనబోయిన రాజు, బాలకృష్ణ, రాయపురం సురేష్, బరిగల నవీన్, పిట్టల శ్రీశైలం, మావురం కృష్ణ , బొల్లెపల్లి ప్రణయ్, గంగాధరి గణేష్ ,భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





# గుండ్లపల్లిలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట గుండ్లపల్లిలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. మాజీ మున్సిపల్ చైర్మన్ సుధా హేమేందర్. అనంతరం దుర్గా అమ్మవారిని దర్శించుకున్నారు.



యాదగిరికొండపై కన్నుల పండువుగా సద్దుల బతుకమ్మ



సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా అందమైన గడ్డి పూలతో తయారు చేసిన బతకమ్మ కోవెలనందు దుర్గామాత అమ్మవారు

# గుట్టలో ఆకట్టుకున్న గడ్డి పూల బతుకమ్మ

**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:** యాదగిరిగుట్ట పట్టణంలోని కీర్తిశేషులు దొమ్మాట యాదగిరి రెడ్డి కుటుంబ సభ్యులు తయారుచేసిన బతుకమ్మ ఎంతగానో ఆకట్టుకున్నది. ప్రతి ఏడు సద్దుల బతుకమ్మ రోజు అద్భుతంగా బతుకమ్మలను పేర్చి పట్టణ ప్రజలను ఆశ్చర్యపరుస్తారు. ఈ సంవత్సరం కూడా గడ్డి పూలతో బతుకమ్మను అందంగా తయారు చేసి మధ్యలో దుర్గాదేవి అమ్మవారిని ప్రతిష్ట చేసి ఊరేగింపుగా ఆంజనేయ స్వామి వద్ద జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఆ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.






ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

